V1 తెలుగు పత్రిక

తేదీ : 4 - 3 - 2024 సోమవారం





# విద్యార్థికి మృతికి కారణమైన వార్డెన్ తక్షణమే విధులనుండి తొలగించాలి

బోధన్ v1న్యూస్ : బోధన్ పట్టణ కేంద్రంలో ఉన్న బీసీ సంక్షేమ శాఖ డిఎచ్ హాస్టల్లో రాత్రి విద్యార్థి మహిళ గొడవ జరిగి విద్యార్థి మృతి చెందడం జరిగింది. ఈ మృతి పట్ల ఉన్నత స్థాయి అధికారులు ఎలాంటి రాజకీయ వ్యక్తులకు తలగకుండా సమగ్ర విచార జరపాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సంజయ్ తలారి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం సంజయ్ తలారి మాట్లాడుతూ గతంలో ఈ హాస్టల్ అనేక సమస్యలపై వార్డెన్ కు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి విచారణ జరకపోవడం వలన విద్యార్థుల మధ్య క్రమశిక్షణ కొరవడి గొడవలు జరగాయని ఆవేదన వ్యక్తం చేశారు కేవలం వార్డు నిర్లక్ష్యం వల్లనే ఈరోజు ఈ ఘటన జరిగిందని వాపోయారు వార్డెన్ వసస్థ అధికారులు పర్యవేక్షణ సరిగా చేయకపోవడం లోపం జరగడం బాధాకరమన్నారు పై అధికారులు వార్డులతో లాలూచీ పడడం వల్లనే నిర్లక్ష్యంగా వ్యవహరించాలని తెలిపారు తక్షణమే విద్యార్థి మృతికి కారణమైన వార్డు నిర్లక్ష్యం అని తెలియజేస్తూ తక్షణ విధి నుంచి తొలగించాలని లేనిపాక్షంలో తల్లిదండ్రులను కలుపుకొని విద్యార్థులను కలుపుకొని కార్యక్రమాలతో పాటు జిల్లా కార్యాలయం ముందు నిరాహార దీక్షలు చేపడతామని అలాగే మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.